అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళమధ్య ప్రేమాభిమానాలకు పరిమితి అంటూ వుండకపోతే అవి వారి సంతతికి తియ్యటి శాపంగా పరిణమిస్తాయి.

# తియ్యటి శాపం

మధురాంతకం నరేంద్ర

వాళ్ళిదరికీ పరిచయం విచిత్రంగా కలిగింది.

ఎమ్. ఏ.లో క్రొత్తగా జాయినయిన జూనియర్లకు వాళ్ళ సీనియర్లు ఆహ్వానం తెలపడంకోసం "ఫ్రెషర్స్‌డే" ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ నుంచీ ప్యూను వరకూ డిపార్టుమెంటు స్టాఫంతా ఆ రోజు హాజరై పోయారు. పెద్ద హాల్లో అనేక అలంకరణలు చేసిన సీనియర్ స్టూడెంట్లందరూ సాదరంగా అందరినీ ఆహ్వానించి వారివారి సీట్లలో వాళ్ళను ఆసీనులను గావించారు. చిన్న టీపార్టీ తరువాత సీనియర్లందరూ వేచి చూస్తున్న కార్యక్రమం ప్రారంభమయింది.

చిన్న డబ్బాను తీసుకొని ఒక విద్యార్థి జూనియర్లు కూర్చున్న వైపుకు నడిచాడు. జూనియర్లు తడబడుతూ, లోలోపల ఆరాటపెడుతున్న కంగారును బయటపడనివ్వకుండా జాగ్రత్తపడుతూ అందులో నుంచీ ఒక్కొ కాగితాన్ని అందుకుని రహస్యంగా అందులో ఏం వ్రాశారో చూసుకోసాగారు.

తనకొచ్చిన కాగితాన్ని అందుకొని అందులో వ్రాసిన అక్షరాల్ని తడబాటుతో కూడి కూడి చదువుతున్న రాజు ఒక క్షణంపాటు నిశ్చేష్టుడై వుండిపోయాడు. సీనియర్లలో ఎవరైనా ఒక అమ్మాయి దగ్గరికి వెళ్ళి ఆమెనడిగి ఆమె తలలోని పువ్వును తీసుకోవాలి– అదీ అతడు చేయవలసిన పని. జూనియర్ల దగ్గర ఇలాంటి తమాషా పనులు చేయించి ఆనందపడడం కోసం ఉబలాటపడుతున్న సీనియర్లంతా వరసగా ఒక్కొక్కర్నీ లేపి వాళ్ళ వాళ్ళ కాగితాలలో వ్రాసిన పనులు చేయించుతున్నారు.

భయపడి, తడబడి, కంగారుపడి– అనేక అవస్థలకు లోనై జూనియర్లందరూ చివరకు తమ వంతు ముగిసిందనిపించుకుంటున్నారు. ఒకడు గాడిదలాగా అరిచాడు. మరొకడు రాకండ్‌రోల్ వేశాడు. మరొకడు అమ్మాయిలా నడిచాడు. ఒక అమ్మాయి పాట పాడింది. ఇలా అందరూ వాళ్ళ వాళ్ళ పనులు చేస్తున్నారు. చివరికి రాజు వంతు రానేవచ్చింది.

లేచి మౌనంగా నిల్చున్నాడు రాజు.

అందరూ తొందర చేస్తున్నారు.

చూస్తున్న ప్రొఫెసర్లూ, లెక్చరర్లు కూడా ఏదో ఆ పని చేసెయ్యమని చెబుతున్నారు.



ఓ సీనియర్ దగ్గరికి నడచి అతడి చేతిలోని కాగితాన్ని అందుకొని బిగ్గరగా చదివాడు. అందరూ పకపకా నవ్వారు.

రాజు కొంత ధైర్యాన్ని కూడగట్టుకొని మెల్లగా సీనియర్ అమ్మాయిలు కూర్చున్న వైపుకు నడచారు. నడచాడేగానీ దగ్గరకు వెళ్ళిన తరువాత తలెత్తి వాళ్ళ వైపుకు చూడలేకపోయాడు. చుట్టూ అందరూ తన వైపే చూస్తూ వుండగా తానుమాత్రం నేలకేసే చూస్తున్నాడు. అతడి అవస్థ వర్ణనాతీతంగావుంది. అమ్మాయి లందరూ అతడు తమనే అడుగుతాడని అనుకుంటున్నారు.

జరుగుతున్నదంతా గమనిస్తున్న విజయ మౌనంగా వుండలేకపోయింది. తలలోకి చేయిపెట్టి ఓ పువ్వులాగి తీసుకొమ్మంటూ అతడి కందించింది. అందరూ ఆశ్చర్యపడి ఆమెవైపే చూస్తుండగా రాజు ఆ పువ్వు నందుకొని తన సీటువైపు నడచాడు.

ఫంక్షన్ ముగిసింది.

స్నేహితురాళ్ళతోబాటూ గార్డెన్లో నడుస్తున్న విజయ తనకోసమే నన్నట్లు ఎదురు చూస్తున్న రాజును చూసింది.

రాజు పువ్వు నామెకు తిరిగి ఇచ్చేస్తూ "థాంక్స్" అన్నాడు. ఆమె వినిపించుకోనట్లుగా రాజు వైపుకు చిత్రంగా చూస్తూ పువ్వును తీసుకొంది.

"థాంక్స్ అక్కా" రెండోసారి కాస్త బిగ్గరగా అన్నాడు రాజు.

ఆమె పులిక్కిపడింది. థాంక్స్ అన్నందుకు కాదు అతడు స్పష్టంగా "అక్కా" అన్నందుకు.

అలా కలిగింది వాళ్ళకు పరిచయం.

అతడి దగ్గర 'అక్కా' అని పిలిపించుకోవడంకోసమే ఆమె చాలాసార్లు కలుసుకొంది.

ఆడవాళ్ళను చూడడానికే బిడియపడిపోయే రాజు ఆమె ఆప్యాయంగా పిలిచే "రాజూ!" అనే పిలుపుకు కరిగిపోయాడు.

వయసు ఉద్రేకంతో తొందరపాటుతో అనేక రకాలయిన వాంఛలతో కూడిన ప్రేమలతో నిండిన ఆ కాలేజీలో పవిత్రమైన అక్కాతమ్ముళ్ళ ప్రేమ ఒకటి మొలకెత్తి, చివుర్లు తొడిగి మొక్కై మానుగా మారింది.

## 2

కొండకోనల మధ్య పాడిపంటలతో పరవశించే ఓ కుగ్రామంలో పుట్టాడు రాజు.

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ పక్షిణాం బలమాకాశం మత్స్యానా ముదకంబలం।
దుర్బలస్య బలం రాజా బాలానాం రోదనం బలం॥

పక్షులకు బలం ఆకాశం, చేపలకు నీటిలో బలం, బలహీనులకు రాజే బలం, శిశువులకు రోదనమే కార్యసాధనకు ఉపయోగపడే బలం.

కంఠస్థం చేయాలి

తాతముత్తాతలు సంపాదించిపెట్టిన ఆస్తిని విచ్చలవిడిగా దుర్వ్యసనాలకు లోనై పాడు చేసిపారేసే స్వభావం వున్నవాడు తండ్రి. పుట్టిన పది నెల్లకే తల్లి చనిపోయింది. అప్పటికే కుటుంబకలహాల వల్ల దూరమయిన అతడి తల్లి తరఫు బంధువులంతా తమకున్న ఒక్క బంధమూ తెగిపోయినట్లుగా భావించారు. తండ్రి ఆలనా పాలనకు నోచుకోని అతడికి దొరికిన ఏకైక దిక్కు నాన్నమ్మ. తన మనవణ్ని ఆమె ముద్దుగానే పెంచింది. ఎంతగా అతడి తండ్రి పట్టించుకోకపోయినా సేద్యగాళ్ళు పండించి తాము తిని మిగిలించిన ధాన్యంతో ఇల్లంతా నిండిపోయివుండేది. ధాన్యంలోనే పిచ్చిపిచ్చిగా జోగాడుతూ తిరిగే రాజును చూసి అతడి నాన్నమ్మ కళ్ళనిండా నీళ్ళుపెట్టుకొనేది. ఆ కన్నీళ్ళను అర్థం చేసుకొనే వయసొచ్చేసరికి అతడికి తండ్రి ప్రవర్తనకూడా కొద్ది కొద్దిగా అర్థం కాసాగింది. తండ్రి తాగిపారేసే సిగరెట్టు ముక్కలను చూసి నాగు పాములను చూసినట్లుగా భయపడి పారిపోయేవాడు. తండ్రితోబాటూ తోడు దొంగల్లా తిరిగే అతడి స్నేహితులను చూడటం తటస్థిస్తే వెంటనే దాక్కునేవాడు. మరి కాస్త పెద్దవాడయ్యేసరికి తండ్రి వెంటబడి అతడి డబ్బుల కోసం విచ్చలవిడిగా ప్రవర్తించే కుసంస్కారులైన ఆడవాళ్ళను గురించిన విషయాలు అతడికి కొద్దికొద్దిగా తెలియసాగాయి. మానవజాతిని చూస్తేనే అతడికి భయం కలిగేది.

నాన్నమ్మ సహాయంతో ప్రాథమిక పాఠశాల్లో చదువు ముగిశాక మూడుమైళ్ళ దూరంలో వున్న హైస్కూలుకు వెళ్ళాడు రాజు. అతడేం చదువుతున్నాడో పట్టించుకునేవాడు కాదు తండ్రి. రాజు తనకూ, తన ఆనందానికీ అడ్డంకి కాకపోతే చాలనుకున్నాడు. అలాగే కొన్ని సంవత్సరాలు గడిచాయి.

స్నేహితుల మనస్తత్వం అర్థమయిన తరువాత, శరీరంలో సుఖపడతగినంత ఆరోగ్యం నశించిన తరువాత అతడి తండ్రికి ప్రపంచం అర్థమయ్యింది. కొడుకును ఆప్యాయంగా చేరదీయాలనుకున్నాడు. కానీ తనను చూడగానే భయపడి పారిపోయే కొడుకును చూసి గ్రుడ్లనీరు క్రుక్కుకోవడం మినహాగా మరేమీ చేయలేకపోయాడు. ఇంతలో రాజు హైస్కూలు చదువు ముగిసింది. కాలేజీలో చేరుతానన్న కొడుకును పిలచి ఒకరోజు ఆప్యాయంగా తన హృదయంలోని ఆవేదనను బయటపెట్టుకుందామనుకున్నాడు తండ్రి. కానీ తనంతగా పెరిగిపోయిన కొడుకు ముందు తల వంచడానికి చిక్కుపోయిన అతడి శరీరంలోని అహంభావం ఒప్పుకోలేదు. రాజు కాలేజీలో చేరాడు. సంవత్సరం అయ్యీకాకముందే అతడి తండ్రి చనిపోయాడు. వెంటనే వచ్చిన టెలిగ్రామ్‌ను చూసి వూరికి వెళ్ళాడు. వయోభారంతో బాటు, పుత్ర మరణం తోడుకాగా కుమిలి కుమిలి ఏడుస్తున్న అతడి నాన్నమ్మను ఓదార్చాడు రాజు.... అంతేగానీ అతడికెందుకో ఏడుపు రాలేదు. జరగవలసిన కార్యక్రమాలు ముగిశాక భూములన్నింతా ఇదివరకే పండిస్తున్న సేద్యగాళ్ళ చేత బెట్టి నాన్నమ్మకు కావలసిన సౌకర్యాలు సమకూర్చడం కోసం ఓ పనిమనిషిని నియోగించి తిరిగి చదువుకోవడం కోసం కాలేజీకి వచ్చాడు రాజు.

మళ్ళీ సంవత్సరం గడిచీ గడవకముందే అతడికి తగిలిన మరో ఆఘాతం—నాన్నమ్మ మరణం. ఉన్న ఏకైక దిక్కూ చనిపోయింది. అంతవరకూ దూరంగా వుండిపోయిన అతడి మేనమామకు అప్పుడు గుర్తుకు వచ్చాడు రాజు. ఏకాకిగా మిగిలిపోయిన అతడికి నేనున్నానంటూ ముందుకు వచ్చాడు. రాజు మేనమామ సకుటుంబ సపరివారంగా వచ్చి అతడి ఇంట్లోనే కాపురం పెట్టాడు. భూముల్నీ, ఇతర ఆస్తినీ అతడి చేతిలోబెట్టి తిరిగి కాలేజీకి వచ్చేశాడు రాజు.

కాలేజీలోచేరిన కొంతకాలంపాటు అతడిపైన తండ్రి ప్రభావం పనిచేసింది. ఇతరులతో స్నేహంచేసేవాడుకాడు. హాస్టల్లో గదిలో కూర్చుని ఒంటరిగా వుండిపోయేవాడు. "చుట్టూ ఎందరోవిద్యార్థులు, అందరికీ అందరూ వున్నారు. వాళ్ళ జీవితాలు సాఫీగానే సాగిపోతున్నాయి. అన్ని అభిమానాలకూ, ఆత్మీయతలకూ నోచుకోనివాడు తానొక్కడే" ఏకాంతం అతడికి శత్రువైంది. క్రమంగా అతడికి మిత్రులు దొరికారు. స్నేహితులు పెరిగారు. కానీ కాలం గడచేసరికి అందులో ఎందరో అతడి స్నేహ పరిధిని దాటిపోయారు. నిజమైన స్నేహం కూడా అతడికి దొరకలేదు.

ప్రపంచంలో ప్రేమ, సత్యం, స్నేహం అనే మూడూ స్థిరంగా ఏనాడూ వుండవనీ, క్రమంగా అవి నశించిపోతాయనీ, మనిషిని మోసం చేసేస్తాయనీ అన్న ఆంగ్ల మహాకవి మాటల్లో నిజముందని అతడి కనిపించింది.

ఇరవయ్యేళ్ళ పసివాడు రాజు. గడచిన ఇరవయ్యేళ్ళూ అతడికెన్ని పాఠాలు నేర్పాయి? ఎన్ని బాధలకు లోను చేశాయి? ఎన్ని మనస్తాపాలకు గురిచేశాయి? ఎంత చిన్న వయసులోనే ఏకాకై పోయాడు రాజు!? ఇన్ని చేసిన అతడి ఇరవయ్యేళ్ళ జీవితం మానవ జాతిపైన ద్వేషాన్ని కలిగించకుండా వుంటుందా? ఎందుకుంటుంది?

వీలయినంత వరకూ ఆలోచనలకు దూరంగా బ్రతికాడు రాజు. గంటల తరబడి చదువుకునేవాడు. విపరీతంగా ఇన్‌డోర్ గేమ్సూ, అవుట్‌డోర్ గేమ్సూ ఆడి అలసిపోయి గాఢంగా నిద్రపోయేవాడు.

డబ్బులోటు రాజు కెన్నడూ రాలేదు. ఎప్పుడూ అతడి పేరుతో వేలకు వేల డబ్బులు బ్యాంకులో మూలుగుతూవుండేది. సెలవుల్లో ఇష్టమొచ్చిన చోటికల్లా వెళ్ళేవాడు. దేశమంతా తిరిగేవాడు.

తండ్రిని బానిసను చేసుకున్న దురలవాట్లను గురించి తలచుకోవడానికే భయం రాజుకు. అందుకే వాటికి దూరంగా బ్రతి

కాడు. సిగరెట్టు కంపెనీకోసమైనా ముట్టించేవాడుకాడు. మత్తుద్రవాల షాపులకు ఆమడ దూరంలోనే తప్పుకునేవాడు. మొదట స్నేహం చెయ్యడంకూడా తప్పుగా భావించాడు. క్రమంగా నిజానిజాలు తెలిశాయి. తోటి విద్యార్థులతో వీలయినంత చొరవగా తిరగసాగాడు. మొదట స్త్రీజాతిపైనే ద్వేషం వుండేది. ప్రపంచం నిజస్వరూపం అర్థమయ్యాక, అందరూ అలా వుండరని తెలుసుకున్నాక స్త్రీలను గౌరవంగా చూసేవాడు. తోటి విద్యార్థులు అమ్మాయిల నేడిపిస్తూ తిరుగుతూ వుంటే అతడికి కోపం వచ్చేది.

మొదట విజయతో మాట్లాడవలసి వచ్చినపుడు ఆమెను 'అక్కా' అని పిలవగలిగాడు. కానీ ఆ పిలుపే తనకు నిజంగా మనసిచ్చి మాట్లాడి, అభిమానంతో ఆప్యాయతతో ఆదరించే అక్కను లభింపజేస్తుందని అతడికి తెలియదు.

రాజు కవిగాడు.

కానీ అతడు తనకొక అక్క దొరికిందని వుప్పొంగిపోయిన రోజున తన డైరీలో ఇలా వ్రాసుకున్నాడు—

"జీవితమన్న ఎడారిలో
ఒంటరిగా పయనిస్తున్న బాటసారీ-
నిన్నెవరు శిక్షిస్తారో
ఎవరు రక్షిస్తారో
నీకెవరు తోడు నడుస్తారో
నీకెవరు నీడనిస్తారో
నీకేం తెలుసు?"

## 3

"నీ వయసు యువకులంతా ఎంత హెల్దీగా వున్నారో చూశావా రాజూ! నువ్వు మాత్రం ఎందుకిలా బలహీనంగా వున్నావు? చాలా రోజుల నుంచీ గమనిస్తున్నాను. ఆరోగ్యం రోజు రోజుకూ పెరగడానికి బదులుగా క్షీణిస్తోంది ఎందుకు! బాగాతిను. మంచి టానిక్కులు తీసుకో. బాగాలావయి హీరోలాగా తయారుకావాలి" అంది విజయ ఒకనాడు.

"నాకేమో బాగా బలవాలనే హీరోలాగా తయారుకావాలనే వుంటుందక్కా. కానీ ఒక్కటే చిక్కు...."

"ఏమిటది?"

"మరేంలేదు. నేను బాగా లావయిపోతే మనల్నిద్దరినీ ప్రక్క ప్రక్కనే చూసినవాళ్ళందరూ మనమిద్దరం అన్నాచెల్లెళ్లేమోననుకుంటారు. ఆ ప్రమాదం కలగకుండా మనమిద్దరం అక్కా తమ్ముళ్ళేనని వాళ్ళనుకోవాలంటే నేనూ నీలాగే ఇలా బలహీనంగా వుండాలి. ఏమంటావ్?" చిరునవ్వుతో అన్నాడు రాజు.

"భలేవాడివేలే రాజూ! నాకూ బలవాలనే వుంది. కానీ ఏం చెయ్యను చెప్పు. మా మెస్‌లో చేసే అన్నంలో బకాసురుడి చెల్లెలిలా సగభాగం నేనే తింటున్నాను నేనదో ఇక్కడ కష్టపడి అలసిపోతున్నా నను కొని అన్నావాళ్ళ వద్దంటే డబ్బు పంపుతాడు. రోజు కొకటి రెండు టానిక్కులు త్రాగుతూనే వున్నాను. కానీ నేను లావవడమేలేదు...." అంది విజయ నింపాదిగా.

"నిజానికి ఏ వ్యక్తి కానీ బలవాలంటే బాగా తినడం చాలదులే అక్కా! మనస్సులో



శాంతి వుంటే చాలు... మనిషి క్షణాలమీద లావెక్కి బలంగా తయారయిపోతాడు. నా కెవరున్నారు చెప్పు! ఈ ప్రపంచంలో ఏకాకిని. నా ఒంటరితనమే నా మానసిక ఆందోళనలకు కారణం. నేనిలా వుండటానికి సహజమైన కారణముంది. నీకే మొచ్చింది చెప్పు.... పెద్ద గాలొస్తే ఎగిరి పోయేలా వున్నావు. నిజానికి నువ్వు నడుస్తుంటే గాలితో సుకపోతున్నట్లే వుంటుంది...."

"నీమాట నిజమే రాజూ! ఏ వ్యక్తికైనా ఆరోగ్యం బావుండాలంటే అతడి మనస్సుకు శాంతి వుండాలి" అంది విజయ నిట్టూరుస్తూ.

మరురోజు కలుసుకున్నపుడు అతడి కోసం తీసుకొచ్చిన హార్లిక్సు బాటిల్‌ను అతడికిస్తూ "నిన్న నా కోసం స్టోర్సులో కొనుక్కుంటూవుండగా నువ్వు గుర్తుకొచ్చావు రాజూ! నీ కోసమే తీసుకొచ్చాను" అంది విజయ.

"నా కెందుకు?" అన్నాడు రాజు.

"అబ్బే, నీ కెందుకులే! ఇప్పుడే నూట యాభై కేజీలున్నావు. ఇలాంటివి తాగితే రెండు వందల కేజీలు దాటిపోతావు. ఎంత ప్రమాదం! నీకెందుకులే!" ఎగతాళిగా అంది ఆమె.

"అదికాదక్కా నా ఉద్దేశం. హార్లిక్సు కావాలంటే నేను కొనుక్కోగలను. నువ్వెలా నీ డబ్బెందుకు తగలేస్తావు?"

"నీకు హార్లిక్సు కొనడంకంటే నా డబ్బుకు సార్థకం లేదులే రాజూ! అసలు నాకు డబ్బు ఇబ్బంది ఎన్నడూ రానివ్వలేదు మా అన్నావాళ్ళు.... వద్దంటే పంపుతారు. తీసుకో...."

హార్లిక్సు బాటిల్ను అందుకుంటూ వుండగా అతడి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"ఏమయింది రాజూ!" అంది విజయ కంగారుగా.

"అబ్బే మరేంలేదు....కళ్ళల్లో ఏదో పడితేనూ...."అంటూతలత్రిప్పుకున్నాడురాజు.

## 4

"రేపు నా పుట్టిన రోజు రాజూ! ఎలాగూ రేపు ఆదివారమే గదా! తప్పకుండా నన్ను కలుసుకోవాలి" అంది విజయ ఒకనాడు.

"తప్పకుండా కలుసుకుంటాను" అన్నాడు రాజు.

మరురోజు ఉదయం పది గంటలకు యూనివర్శిటీ క్యాంపస్‌లోవున్న ఉమెన్స్ హాస్టలుకు బయలుదేరాడు. దారిలోనే ఎదురయ్యింది విజయ మరికొందరు స్నేహితురాళ్ళతో సహా.

"హాపీ బర్త్‌డే టూయూ!" అన్నాడు రాజు.

"థాంక్స్ చెప్పమంటావా!" అంది విజయ నవ్వుతూ.

"నీ ఇష్టం."

"చెప్పడానికేం అభ్యంతరంలేదు గానీ రాజూ! అలా థాంక్స్‌లూ, నో మెన్షన్‌లూ ఎవరో ముక్కూ మొగమూ తెలియని వ్యక్తులకైతే సులభంగా చెప్పేసెయ్యగలను. కానీ ఆత్మీయులకు అలా చెప్పడం నా కిష్టం వుండదు. ఆ మాటలు మనసుల మధ్య దూరాన్ని తెలియజేస్తాయని నా ఊహ."

"అలా గయితే చెప్పొద్దులేగానీ, ప్రస్తుతం ఎక్కడికో మీరు బయలుదేరినట్లున్నారు."

"గుడికి వెళ్ళాలి....నువ్వూ రాకూడదా రాజూ!"

"నాకు దేవుడిమీద నమ్మకంలేదులే అక్కా! మీరు గుడికి వెళ్ళి దర్శనం చేసుకుని నా కోసం మండపం దగ్గర వెయిట్ చేస్తూ వుండండి. నాకొక అర్జెంటు పని వుంది. ఆ పనైన వెంటనే మిమ్మల్ని కలుసుకుంటాను" అన్నాడు రాజు.

"అంత అర్జంటైన పనేమిటబ్బా!" అంది విజయ ఆశ్చర్యంగా.

"చూస్తావుగదా!" అంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు రాజు.

గుడికి వెళ్ళి దేవుడి దర్శనం చేసుకుని మండపంలో కూర్చుని వెయిట్ చేస్తున్న విజయనూ ఆమె స్నేహితురాళ్ళనూ చేతిలో ఒక పెద్ద ప్యాకెట్టుతో దర్శనమిచ్చాడు రాజు.

విజయను మాత్రం ప్రక్కకు పిలిచి ఆ ప్యాకెట్టును ఆమె చేతిలో పెడుతూ "నా పుట్టినరోజు కానుక!" అన్నాడు.

"ఏమిటదీ?" ఆశ్చర్యంగా అడిగింది విజయ.

"తీసి చూడు...."

లోపల ఖరీదైన చీర.. దానితో బాటూ పెద్ద చందనపు కుంకుమ బరిణె. అందులో నిండుగా కుంకుమ.

"ఏమిటిది రాజూ!"

"అక్కకు తమ్ముడు అంతకంటే ఏమివ్వుకోగలడు?"

అతడి అభిమానానికి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా అడిగింది విజయ - "అయినా ఇంత ఖరీదైన చీరెందుకు కొన్నావు రాజూ! ఎంత డబ్బు తగలేశావో ఏమో!"

"నా డబ్బుకు కూడా ఇంతకంటే సార్థకత మరొకటి లేదక్కా! నిజానికి నువ్వు ఒప్పుకోవని ఊరుకున్నాను గానీ, లేకుంటే పెద్ద పట్టుచీరే తీసుకొచ్చేవాణ్ణి. అయినా ఇప్పుడే ఏముందిలే అక్కా! ఇక ప్రతి సంవత్సరం ఈ అక్కగారికి పసుపు కుంకుమలు సమర్పించుకోవలసిన బాధ్యత నా పైన వుందిగదా! అప్పుడు చూసుకో– ప్రతిసారీ పట్టుచీరే తీసుకొస్తాను.... అవునూ....నీ కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి........ఎందుకు విజయక్కా!" అన్నాడు రాజు కంగారుగా.

"అబ్బే! మరేం లేదు రాజూ! కళ్ళలో ఏదో పడింది........అంతే!" అంటూ తల తిప్పుకుంది విజయ.

## 5

తన గుండెలోని గుబులు ఎదుటి వ్యక్తికి చెప్పుకుంటే చాలావరకు తగ్గిపోతుంది. కానీ తన బాధల్ని వినడానికీ, ఓదార్పు చెప్పడానికి ఒప్పుకునే వ్యక్తి దొరికతేకదా చెప్పుకోవడం!

గత ఇరవై యేళ్ళుగా తన జీవితం, తన బాధలు, తన కష్ట నష్టాలు అన్నీ ఒకరోజు ఏకాంతంగా విజయకు చెప్పాడు రాజు. అతడి గత జీవితం విజయకెంతో బాధను కలిగించింది. "పోనీలే రాజూ! గతం గతించిపోయింది. ఇక మిగిలింది భవిష్యత్తు. అది మన చేతుల్లోనే వుంది" అంటూ ఓదార్చింది.

నిజానికి రాజుకు ప్రపంచాన్ని గురించి పూర్తిగా తెలియదు. ప్రపంచం తన అసలు స్వరూపాన్ని మరొక్కసారి అతడికి తేటతెల్లపరచింది.

అతడి మిత్రుడొకడు వున్నట్టుండి ఆ మాట అన్నాడు. మొదట కోపమొచ్చి వాడిని చావ చితగకొట్టబోయినా, నింపా


# తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటీ తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.

# తెల్ల వెంట్రుకలుండవు

పొగడటం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేష్‌రంజన్' ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN (5-5)
P. O. Katri Sarai (Gaya)

దిగా ఆలోచించిన తరువాత ప్రపంచం నిజస్వరూపం అవగతమైంది.

ఒక అబ్బాయి, మరో అమ్మాయి - అందులో ఆ అమ్మాయి వాడికంటే వయస్సులో కూడా పెద్దది - కానీ వాళ్ళ మధ్య మరేదో వూహించుకోదగ సాహసం చేయగల్గడం ఈ ప్రపంచాన్ని మినహాయిస్తే మరేదీ చేయలేని పని.

ఈ సమస్యా పరిష్కారానికి ఏం చెయ్యాలో తోచిందికాదు రాజుకు. ఇన్నేళ్ళ జీవితంలో అతనికి దొరికిన ఏకైక తోడు నీడ- విజయ. ఆమెను అక్కలా భావించాడు. ఇంకా మాట్లాడితే ఆమెలో మాతృస్వరూపాన్ని చూశాడు.

ఇక అతనేం చెయ్యాలి?

అప్పుడు అతనికి కనిపించిన పరిష్కారం ఒక్కటే- ఎలాగైనా విజయ కుటుంబ వ్యక్తులతో పరిచయం కలిగించుకోవాలి. వాళ్ళల్లో ఒకరుగా మారిపోవాలి. అప్పుడు తనకు ఈ అపవాదు రాకపోవచ్చు. విజయకు పెళ్ళైతే ఆ వచ్చే భర్త తనను కూడా ఓ బావమరిదిగా భావించవచ్చు.

కానీ ఇంతవరకూ ఎన్నడూ విజయ తనకు తానుగా తన ఇంటి గురించి చెప్పనే లేదు. ఎప్పుడూ అలాంటి మాటలు చెప్పేది కాదు. మనస్సువిప్పి తన స్థితిగతులు. తన పూర్వగాథ అన్నీ చెప్పుకున్న రాజుదగ్గర ఆమె చెప్పని ఏకైక విషయం ఆమె కుటుంబం గురించి.

చాలాసార్లు ఆమె కుటుంబాన్ని గురించి ఊహించుకున్నాడు రాజు. అప్పుడప్పుడూ అన్నలు డబ్బు పంపుతారు అంటుంది. అంటే ఆ కుటుంబంలో ఇంకా ఎవరెవరున్నారు? తమది చాలా పెద్ద కుటుంబమని చెబుతుంది. ఆమె తండ్రి ఏం చేస్తున్నాడు? తల్లేమయ్యింది? రాజు పాలిటకి ఆమె కుటుంబం పెద్ద మిస్టరీ - ఆ మిస్టరీని అతడెలా ఛేధించగలడు?

"మన ఈ అనుబంధం ఇలాగే జీవితాంతం వుండిపోతుందంటావా అక్కా!" అని అడిగాడు రాజు ఒకనాడు విజయను.

"తప్పకుండా రాజూ!"

"నీకు పెళ్ళవుతుంది.... నీ భర్త అంటే కాబోయే మా బావగారు నన్ను బయటికి గెంటేస్తే...."

పెళ్ళంటే సిగ్గుపడిపోయే వ్యక్తికాదు విజయ. ధైర్యంగా చెప్పింది - "అలాంటి వ్యక్తి నాకు భర్త మాత్రం కాలేడు రాజూ!" అని.

ప్రస్తుతం తన కుటుంబానికే తనను పరిచయం చేయని విజయక్క రేపు భర్తకెలా పరిచయం చేస్తుంది.

"ఇక ఇలా కుదరదు - విజయతో తన ఈ అనుబంధాన్ని ఇలా జీవితాంతం ఉంచుకోవాలంటే తానే చొరవ చూపించవలంటే తప్పదు" అనుకొన్నాడు రాజు.

మొదటి సంవత్సరం ముగిసింది.

సెలవుల్లో ఊరికి వెడుతున్న విజయతో అన్నాడు రాజు "గడచిన సంవత్సరం ఈ సరికి నువ్వెవరో నాకు తెలియదు. కానీ ఈ సంవత్సరం మనకెందుకో ఇంతటి అనుబంధాన్ని తెచ్చిపెట్టింది. ఇక రెండు నెలలు నిన్ను చూడకుండా ఎలా వుండగలనక్కా నేను........"

"................."

"ఒక పని చేయనా?"

"ఏమిటి రాజూ!"

"నేను ఒక నెల తరువాత మీ ఇంటికి రానా?"

"రాజూ!?"

"ఏమక్కా.... నేను రాకూడదా?"

అడిగాడు రాజు!

"నన్ను బాయ్ ఫ్రెండుగా లెక్కగట్టి నన్ననుమానిస్తారా మీవాళ్ళు?"

"మా వాళ్ళకు నాపైన ఎంతో నమ్మకముంది రాజూ!

"అయితే నేనెందుకు రాకూడదు?"

"..........."

"చెప్పక్కా."

"సరే రాజూ! నెలరోజుల తరువాత వస్తానన్నావు. అలాగే! నేను ఇంటికెళ్ళి వుత్తరం వ్రాస్తాను. నేను వుత్తరం వ్రాసిన వెంటనే రావాలి...."

"అలాగే అక్కా" అన్నాడు రాజు సంతోషంగా.

"చిత్రంగా లేదూ రాజూ! ఈ అక్క నిన్నింత కాలం తన యింటికి పిలవలేదు. నీ అంతట నువ్వే అడిగి వస్తున్నావు."

"పర్వాలేదులే అక్కా! మా అక్క దగ్గర నాకెందుకూ మొహమాటం!"

"కానీ రాజూ!"

"చెప్పక్కా"

"మరేంలేదు, వస్తావుగా!"

"తప్పకుండా!"

విజయ వూరికెళ్ళిపోయింది.

అనుకొన్నట్లుగానే నెల రోజుల తరు

## గాథావళి:

# "అల్యూమినియం"

దాదాపు నూటయాభై సంవత్సరాల క్రితం వరకూ స్వచ్ఛమైన అల్యూమినియాన్ని ప్రపంచం చూసి ఎరగదు. ఒక పౌను అల్యూమినియం ఉత్పత్తి చేయడానికి 1852 వ సంవత్సరం వరకు 545 డాలర్లు ఖర్చు అయ్యేది. అంటే ఆనాడు అల్యూమినియం వెండి, బంగారాల కంటే ఎన్నో రెట్లు విలువైనదన్నమాట.




ఆ తర్వాత కొద్ది సంవత్సరాలకు హెన్రీ దెవిల్లీ అనే ఫ్రెంచి రసాయన శాస్త్రజ్ఞుడు అల్యూమినియాన్ని ఉత్పత్తి చేయడానికి కొంత మెరుగైన పద్ధతిని కనుగొన్నాడు. ఆయన పారిస్‌లో 1855 వ సంవత్సరంలో జరిగిన వస్తు ప్రదర్శనలో అనేక అల్యూమినియం కడ్డీలను ప్రదర్శించాడు. ఫ్రెంచి చక్రవర్తియైన నెపోలియన్ III ఆ ప్రదర్శనను దర్శించినపుడు కొత్త అల్యూమినియం లోహాన్ని చూసి ముగ్ధుడయ్యాడు. దెవిల్లీ ఆయనకు చిన్న రాకుమారుని నిమిత్తం అల్యూమినియంతో చేసిన గిలకనొకదానిని బహూకరించాడు. చక్రవర్తి దానికే మురిసిపోయాడు. ఆ తరువాత ప్రభుత్వ విందులలో వాడకానికిగాను అల్యూమినియం చెంచాలకు, ఫోర్కులకు ఆయన ఆర్డరు చేశాడు. విందులలో ప్రత్యేక అతిథులకు మాత్రమే అల్యూమినియం సామగ్రిని ఉపయోగించేవారు. అంత ప్రధానం కాని అతిథులకు సాదా వెండి, బంగారు సామగ్రిని ఉపయోగించేవారు.

సేకరణ: యస్.యమ్. [illegible]

వాత రాజును తన వూరికి రమ్మని వుత్తరం వ్రాసింది.

## 6

ఉదయం తొమ్మిది గంటలకు బస్సు దిగిన రాజు పదిన్నర గంటలకుగానీ ఇల్లు కనిపెట్టలేకపోయాడు. టౌనుగా విస్తరించడానికి సిద్ధంగావున్న తాలూకా కేంద్రం ఆ ఊరు. ఆ ఊరి రాచబాటలో కాస్సేపు నడచి, మట్టి బాటపైకొచ్చి తరువాత ఓ చిన్న సందు తిరిగి అడ్రసు చూసుకుంటూ ఇంటిముందు ఆగాడు రాజు.

అది పెంకుటిల్లు. తమ గుండెలో దాచుకోవలసిన ఇటుకల్ని బయట పెట్టేస్తున్నాయి గోడలు. కప్పుపైన పెంకులమధ్య పిచ్చిమొక్కలు బాగా పెరిగి వున్నాయి.

తన గమ్యం ఆ ఇల్లేనా కాదా అన్న మీమాంసలో కాస్సేపు కొట్టు మిట్టాడిపోయిన రాజు చివరికి ఒక నిర్ణయానికి రాగానే ఓరగా వేసివున్న వాకిలిని తెరచుకుని లోపలికి అడుగు పెట్టాడు.

"ఎవరది?" ఒక స్త్రీ కంఠం అడిగింది.

ఆమె వైపు చూశాడు రాజు. ఆమెకు నలభై యేళ్ళ వయసుంటుంది. ముఖంలో ఏదో లోటు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తూవుంది. ఆమె కూర్చున్న చాపపైన ఆమె చుట్టూ ఏవో కాగితాల కట్టలు పడివున్నాయి ఆ కాగితాల్లోని అక్షరాలను చూస్తేఎవరైనా అది పసివాళ్ళ వ్రాతలని చెప్పేసెయ్యగలరు. ఆమె చేతిలో ఎర్రరంగు పెన్సిలు. ఆమె కట్టుకున్న చీర ఖద్దరుది.... బోసి మెడ.... బారెడు పొడవున్న ఆమె తల వెంట్రుకలు చాపపైన చిందరవందరగా పడివున్నాయి.

రాజు తడబడ్డాడు—"నేను నాపేరురాజు."

"అరరే! నువ్వా బాబూ! రా కూర్చో!"

అంటూ ఆమె చాపకు ఒక ప్రక్కగా జరుక్కుంటూ తావిచ్చింది. రాజు చెప్పులు తీసి అటువైపుకు నడుస్తూండగా ఆమె బిగ్గరగా కేకేసింది – "ఏయ్! విజయా! మీ తమ్ముడొచ్చేశాడు."

అవతలి గది నుంచి పరుగెత్తుకుంటూ వచ్చింది విజయ.

ఆమె వైపు చూసి చిరునవ్వు నవ్వాడు రాజు – విజయ తల చెరిగిపోయి వుంది. పైకెగగట్టుకున్న చీర పావడను బైట పెడుతోంది. ముఖం వాడిపోయివుంది. అంతసేపూ ఇంటి పనులుచేసి అలసిపోయి వుందనడానికి సూచనగా చేతులపైన ఇంకా మసి మరకలు. ప్రస్తుతం చేతిలో వున్న పొరక అవతలి గదిలో ఆమె చెత్త వూడుస్తూ వూడుస్తూ అలాగే పరుగెత్తుకొచ్చినట్లు చెబుతోంది.

"అదేమిటే అలా పొరకతో పరుగెత్తుకొచ్చావు. కొంపదీసి దానితో స్వాగతం చెబుతావా ఏమిటి?" నవ్వుతూ అన్నది ఆ నలభై యేళ్ళ స్త్రీ.

చీపురును గోడవారగా వుంచి చీర కుచ్చిళ్ళు దించి అలాగే వచ్చి చాపపైన ఎదురుగా కూర్చుంటూ "ఇప్పుడే బస్సు దిగావా రాజూ!" అంది విజయ.

"అవును" అంటూ ఆమె ముఖంలోకి చూశాడు. తననే చూస్తున్న ఆమె కళ్ళల్లో ఏదో వెలుగు....

"పరామర్శలు తరువాత – ఉదయం టిఫిన్ తిన్నాడో లేదో........చూడు" మళ్ళీ ఆమె హెచ్చరించింది.

ఆమె వైపు పరిశీలనగా చూశాడు.

"ఆమె మా పెద్దక్క రాజూ! పేరు సుందరి" అంటూ పరిచయంచేసిందివిజయ.

చేతులు జోడించాడు రాజు.

"మాట్లాడుతూ వుండు....కాఫీ, టిఫినూ తీసుకొస్తాను" అంటూ లోపలికి వెళ్ళిపోయింది విజయ.

రాజుగది చుట్టూ చూడసాగాడు.

మసి బారిన గోడలపైన ఏవేవో ఫొటోలు....దండెంపైన బట్టలు, గోడకు మూలగా విరిగిన కుర్చీ, చిందర వందరగా పడివున్న ఏవేవో వస్తువులు,

"ఏమిటి బాబూ చూస్తున్నావు?" అడిగింది సుందరి.

"అబ్బే! ఏం లేదండీ."

తలుపును పెద్ద శబ్దం చేసుకుంటూ, తోసుకుంటూ లోపలికి బిలబిలమని పరుగెత్తుకొచ్చేశారు అయిదారుమంది పిల్లలు. క్రొత్త వ్యక్తిని చూడగానే అందరూ అలాగే నిలుచుండి పోయారు.

"పిళ్ళంతా మా సైన్యమే!"

చిరునవ్వు నవ్వాడు రాజు.

కాఫీగ్లాసు ఒక చేతిలో పట్టుకొని,మరో చేతిలో టిఫిన్ ప్లేటు పట్టుకుని రాజు ముందుకొచ్చేసింది విజయ.

"ముందు తిను రాజూ! తరువాత మాట్లాడుకుందాం" అంటూ అతడి ముందుంచింది.

రాజు మౌనంగా తినసాగాడు.

పిల్లల్లో చిన్నవాళ్ళైన ఇద్దరు విజయ చీర పట్టుకొని దాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

"వీడు మా పెద్దన్నయ్య కొడుకు రాజూ! ఈ అమ్మాయి లిద్దరూ మా పెద్దన్నయ్య కూతుళ్ళే! వీడు మా చిన్నన్న కొడుకు. ఇది చిన్నన్న కూతురు – అంటే మా పెద్దన్నకు ముగ్గురు, చిన్నన్నకు ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం మా చిన్నన్నకు రెండో మైనస్ పుట్టబోతోంది " అంటూ అందరీ్న చూపెట్టింది విజయ.

"మైనస్ కాదులేవే! ఈసారి ప్లస్సే చూసుకో" అంది సుందరి.

"నో. నో తప్పకుండా అమ్మాయే! నువ్వే చూసుకోవే అక్కా!"

"సర్లే, తర్వాత పోట్లాడుకుందాం! మీ తమ్ముడికి చెయ్యి కడుక్కోవడానికి నీళ్ళు తెచ్చివ్వు"

విజయ లోపలికి వెళ్ళి నీళ్ళు తీసుకొచ్చింది.

రాజు చేయి కడుక్కొని చేతిగుడ్డతో తుడుచుకున్నాడు.

"ఉండు రాజూ! మా వదినల్ని పరిచయం చేస్తాను" అంటూ లోపలికి వెళ్ళింది విజయ.

ఈసారి ఆమెవెంట మరో స్త్రీ వచ్చింది.

"ఈమె మా పెద్ద వదిన రాజూ! పేరు రాజేశ్వరి." ఆమె వయస్సు ముప్పై


ఆకర్షణీయమైన బహుమతులు గెలవండి: ఎంట్రీ ఫీజు లేదు.

సహాయమునకు 42 మొత్తముగల నమూనా

బహుమతులు వాచీలు, కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డు ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ కన్సొలేషన్ బహుమతి: అమెరికన్ డిజైన్ శారీస్ అమ్మకం ధరపై. ఇది ఒక నెల్సు ప్రమోషన్ పథకం. ప్రమోటర్ల తీర్మానము బాయమైనది

| | | | |
|---|---|---|---|
| 3 | 18 | 15 | 6 |
| 13 | 8 | 9 | 12 |
| 10 | 11 | 14 | 7 |
| 16 | 5 | 4 | 17 |

క్లోజింగ్ తేదీ : 30-4-1977

తెల్ల కాగితముపై పదహారు ఖాళీ గడులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 5 (ఐదు) నుంచి 20 (ఇరవై) వరకు అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా, అయిమూలంగాఎటు కూడినా మొత్తం 50 (ఏభై) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. బహుమతులు గెలుపొందినట్లు పంపు ఉత్తరంలో తెలియపర్చబడిన పద్ధతికి లోబడి బహుమతులు పంచబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొట్టమొదటిగా మాకు చేరిన ఎంట్రీకి రు. 101/–లు నగదు స్పెషల్ బహుమతిగా ఇవ్వబడును.

M/s RENU SALES INDIA (ASVP) 2531-Kailash nagar, Delhi-110031

సంవత్సరాలుంటుంది. అంత పొడవూ కాదు, పొట్టీ కాదు.... చూపుల్ని ఆకట్టుకునే శరీరం ఆమెది.

పరిచయం ముగియగానే ఆమె వంట పని వుందని చెప్పి లోపలికి వెళ్ళిపోయింది. తర్వాత "ఇదుగో చిన్నవదినా! రావాలి!" అంటూ అరిచింది విజయ.

ఈసారి వచ్చిన స్త్రీ వయస్సు ఇరవై అయిదేళ్ళుంటాయి. మనిషి నాజూకుగా, అందంగా కనిపిస్తోంది. చీరక్రింద భాగమంతా తడిసిపోయివుంది.

"మావాళ్ళందరూ వాళ్ళ వాళ్ళ పనుల్లో మునిగిపోయి వున్నార్లే రాజూ! ఈమె మా చిన్న వదిన.... పేరు శాంత.... ప్రస్తుతం బట్టలు వుతుకుతోంది" అంటూ నవ్వసాగింది విజయ.

"నీవేళాకోళం బాగానే వుందిలే విజయా!" అంటూ ఆమె కూడా నవ్వుతూనే ముక్తసరిగా రాజుతో మూడు మాటలు మాట్లాడి లోపలికి వెళ్ళిపోయింది.

విజయ రాజు ఎదురుగానే కూర్చుని కబుర్లు చెబుతూ వుండగానే భోజనం సమయమయిపోయింది.

ఒకరివెంట ఒకరుగా విజయ అన్నలిద్దరూ ఇంటికొచ్చారు. విజయ వాళ్ళను కూడా పరిచయం చేసింది. పెద్దతని పేరు రాజశేఖరం. ఏదో బ్యాంకులో పని చేస్తున్నాడు. చిన్నతను ప్రభాకరం తాలూకా ఆఫీసులో పని చేస్తున్నాడు. వాళ్ళిద్దరినీ చూస్తే ఎవ్వరుగానీ అన్న, తమ్ముళ్ళని అనుకోరు. స్నేహితులనుకుంటారు. అలా వుంటుంది వారి ప్రవర్తన.

తాను వస్తూనే ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవాలో, విజయ ఇంటిలోని వాళ్ళంతా తనతో ఎలా ప్రవర్తిస్తారో అని భయపడిపోతూ వున్న రాజు మనస్సు వారి రాకతో పటాపంచలై పోయింది. ఎంతో క్లోజ్‌గా మాట్లాడారు వాళ్ళు.

భోజనాల సమయంలో రాజశేఖరం అన్నాడు - "వారం రోజుల క్రితమనుకుంటాను. 'మాతమ్ముడొస్తున్నాడన్నయ్యా' అంది విజయ. మా కాశ్చర్యం వేసింది. 'నీ కేమిటి? తమ్ముడేమిటి?' అన్నాను ఆశ్చర్యంగా. అప్పుడే చెప్పింది విజయ నీ గురించి. నిజానికి మా విజయ మొదటిసారా 'మా తమ్ముడు' అన్నప్పుడే అనుకున్నాను - నువ్వెంతో బుద్ధిమంతుడవైతేగానీ విజయ అలా అనదని. నిన్ను చూస్తే ఆ మాట నిజమేనని ఋజువయింది. చూడు రాజూ! నీ గురించి మా విజయ అంతా చెప్పింది. నాకు చాలా బాధేసింది. నువ్వెందుకో ఎప్పుడూ బాధపడిపోతూ వుంటావట.... అలా వుండబోకు. నువ్వు ఏకాకివనుకోకు. మా విజయకు నువ్వెప్పుడు తమ్ముడయ్యావో, మాకూ అప్పుడే తమ్ముడయ్యావు....".

రాజు అతడివైపు విచిత్రంగా చూశాడు. ఆయనకు తన చెల్లెలిపైన వున్న నమ్మకానికి ఆశ్చర్యం కలిగింది అతడికి.

సాయంకాలం నాలుగు గంటల ప్రాంతంలో విజయ తల దువ్వుకుని తయారౌతూ వుండగా అడిగాడు రాజు "ఎక్కడికి?" అని.

"మా నాన్నగారిని చూసొస్తాను.... బయలుదేరు" అంది విజయ.

తానూ బయలుదేరాడు రాజు.

"మన మిద్దరమేనా?" అన్నాడు.

"అవును. మిగిలిన వాళ్ళంతా వాళ్ళ వాళ్ళ పనుల్లో మునిగిపోయి వున్నారు."

దారిలో అడిగాడు రాజు "ఇంతకూ మీరు మొత్త మెంతమందో చెప్పనేలేదు...."

విజయ నింపాదిగా చెప్పసాగింది.

"నీ కింతవరకూ మా ఇల్లు, మా మనుషులు పూర్తిగా అవగతం కాలేదని నాకు తెలుసు రాజూ! మొదటినుంచీ అంతా చెబుతాను విను. మా అమ్మా నాన్నకు మేము మొత్తం అయిదుమంది. పెదది మా అక్క- నీకు మొదట పరిచయంచేశానే....ఆమే.... పేరు సుందరి. రెండోవాడుమా రాజశేఖరన్నయ్య. మూడోవాడు మా ప్రభాకరన్నయ్య. నాలుగోవాడు చంద్రశేఖరన్నయ్య. కడపటిదాన్ని నేను. నేను మా అమ్మా నాన్నా బాగా ముసలివాళ్ళయ్యాక పుట్టానట!"

"మాసుందరక్కది ఒక విషాదగాథ! పెళ్ళయిన రెండుసంవత్సరాలకే భర్తపోయాడు. అప్పటినుంచీ ఇక్కడే వుంటోంది. అప్పుడు చదువుకున్న నానాకాలం చదువు ఇప్పుడు పనికి వచ్చింది. ప్రస్తుతం ఇక్కడే ఎలిమెంటరీ స్కూల్లో టీచరుగా పనిచేస్తూ వుంది."

"ఇక రెండోవాడు మా రాజశేఖరన్నయ్య, మూడోవాడు మా ప్రభాకరన్నయ్యలను గురించి నీకు తెలుసు. మా పెద్ద వదిన రాజేశ్వరి ఓర్పుకు మరో పేరు. ఏనాడైతే మా ఇంట్లోకి అడుగు పెట్టిందో ఆనాడే మా ఇంటికి అంకితమయి పోయింది. తన కూతురిలా వున్న నన్ను కూతురులాగానే పెంచింది. ఇక చిన్నవదిన శాంత, కొద్దిగా చదువుకొంది కూడా! అయినా మాతో తారతమ్య మెరగకుండా కలసిపోయింది. ఇక కడపటి దాన్ని నేను"

"లెక్కలో మిగిలిపోయినవాడు మా చంద్రశేఖరన్నయ్య. ఆయనకు ఇరవయ్యేళ్ళ ప్రాయంలో టీబీ వచ్చించి. ఎందుకొచ్చిందో ఏమో! అప్పటినుండీ మదనపల్లెలోనే వుంటున్నాడు. విజయ కంఠం గాద్గదమై పోయింది.

"మా ఇంట్లో సంపాదించేవాళ్ళు ముగ్గు రున్నారు రాజూ! కానీ వాళ్ళ సంపాదన ఖర్చయి పోవడానికి కారణం మా చంద్రశేఖర మన్నయ్య టీబీ, మా నాన్నకు వృద్ధాప్యపు జబ్బు. ఇక నా చదువు. నేను చదవనని మొండికేసిన రోజులెన్నో కానీ నా ప్రాణంతీసి నన్ను కాలేజీకి పంపారు మా వాళ్ళు. వద్దంటే వినకుండా అది కొనుక్కోమనీ, ఇది కొనుక్కోమనీ డబ్బు పంపుతూనే వుంటారు...."

"మా కుటుంబంలో ఒకరిమీద ఒకరికి చెప్పలేనంత అభిమానాలున్నాయి రాజూ! అవే వాళ్ళ పాలిట శాపాలు. మా అన్నలిద్దరూ వాళ్ళ పాటికి వాళ్ళు సుఖంగా బ్రతకకూడదూ? మా అక్క తన డబ్బుతో తాను జల్సాగా వుండకూడదూ? ఎందుకో వాళ్ళకింత అభిమానం- మాతో బాటూ పుట్టిన పాపానికి నాకూ. అన్నయ్యకూ డబ్బులు ఫైన్‌లాగా చెల్లిస్తూ వుండాలా చెప్పు. ఇప్పుడో క్రొత్త సమస్య- వాళ్ళు వాళ్ళ బిడ్డల్ని గురించి ఆలోచించడంలేదు. వాళ్ళను చూస్తే నా కేడుపు వస్తుంది. వాళ్ళకు మంచి బట్టలు కొనరుగానీ నన్ను మంచి బట్టలు కొనుక్కోమని డబ్బు పంపు

మా సరికొత్త ప్రచురణలు




ఆరికపూడి (కోడూరి) కౌసల్యాదేవి

శిలలు-శిల్పాలు 9.00

వాసిరెడ్డి సీతాదేవి


మరో కర్ణుడి కథ 10.00



పూర్తి డబ్బు M.O చేసినవారికి పోస్టేజీ ఉచితం

నవజ్యోతి పబ్లికేషన్స్

ఏలూరురోడ్-విజయవాడ-2




బొంబాయి "తెలుగు సాహిత్య సమితి" వారు ఇటీవల ప్రదర్శించిన హాస్య నాటకం "అపరాధా గోపాలీయం" లో దృశ్యం

తారు. ఇదేమని అడిగితే వాళ్ళు ఇంట్లోనే వుంటారు - నువ్వు బయట తిరిగేదానివి' అంటారు. 'వదినలకైనా బుద్ధిలేదు.. వాళ్ళ నోట్లో నాలుకల్లేవు.... వాళ్ళు వాళ్ళ భర్తలకు ఎదురుచెప్పరు."

విజయ కాస్సేపు మాట్లాడలేకపోయింది.

"నేను నీకింత వరకూ మా కుటుంబం సంగతులు చెప్పలేదు.. అందుకు కారణం మా ఈ పరిస్థితులు చెప్పుకోవడానికి భయమేసే! నీకు మా కుటుంబంలో ఒకడుగా కలసిపోవాలని వుంటే రాజూ! - ఆ భావం నిజానిజాలు తెలిశాక వీడిపోతుందని నాకు తెలుసు. మా కుటుంబంలో వుండేవాళ్ళకు అభిమానాలున్నాయి. అవే వాళ్ళకు శాపాలు. నీకు అభిమానించే వ్యక్తి లేదని నీకు బాధ. అందువల్ల నీవిప్పుడు ఎంతో అదృష్టవంతుడవని నేనంటాను...."



అలంకరణ

చిత్రం : కోకా. విజయలక్ష్మి, హైద్రాబాద్

ఏదో ప్రైవేటు హాస్పిటల్ వచ్చింది.

లోపలికి అడుగు పెట్టింది విజయ.

పడకపైన పడివున్నాడు ఆమె తండ్రి. ప్రక్కనే కూర్చునివుంది ఆమె తల్లి.

వాళ్ళను రాజుకు పరిచయం చేసింది విజయ.

## 7

రాజు వెళ్ళిపోతానన్నా విజయ కుటుంబ సభ్యులెవ్వరూ అతడ్ని వెళ్ళనివ్వలేదు. అక్కడ వున్నన్నినాళ్ళూ అతడికి లభించింది వాళ్ళ అభిమానమే కాదు- వాళ్ళ హృదయాల్లోని బాధకూడా! ఆ బాధ అంత తియ్యగా వుంటుందని అతడికి తెలియదు.

వారం రోజులు గడిచాయి.

ఒకనాడు—

రాజు చాపపైన పడుకున్నట్లుగా కూర్చుని ఏదో వారపత్రికతిరిగేస్తున్నాడు.

విజయకు తల దువ్వుతూ గోడవారగా కూర్చుని వుంది సుందరి. పిల్లలెవ్వరూ ఇంట్లో లేరు. ఆడుకోవడం కోసం బయటికి వెళ్ళినట్లున్నారు. బావి దగ్గర విజయ వదినలిద్దరూ కుస్తీపడుతున్నారు.

వంటగది గడపలో కూర్చుని విజయ తల్లి బియ్యంలో రాళ్ళేరుకుంటూ అతడితో మాట్లాడుతూ వుంది.

మాటల సందర్భంలో ఆమె - "మాదో పాతకాలంలే బాబూ! లేకుంటే ఇలా జరిగి వుండేదికాదు" అంది.

"ఏం జరిగివుండేదికాదు?" అడిగాడు రాజు.

"ఇదే బాబూ! ఎందుకో ఇంతమందిని కన్నాను. నిజానికి పుట్టిన వాళ్ళలో ఇద్దరు పోయారు చిన్నతనంలోనే. ఒకరిద్దరితో ఆపివుంటే వీళ్ళకింత బాధలుండేవికాదు" అంది ఆమె నిట్టూరుస్తూ.

"అవునమ్మా! నువ్వు ఆపని చేసివుంటే నావుండేది. నే నసలు పుట్టి వుండేదాన్ని కాను. ఈ బాధలు అసలుండేవికావు" అనబోయిన విజయ, రాజు పెదవులు కదలడంతో ఆగిపోయింది.

"అసలు ఒకర్నికూడా కనకుంటే ఇంకా నావుండేదమ్మా! నేనూ పుట్టకుండా వుండేదాన్ని' అనబోయిన సుందరి, రాజు ఏదో మాట్లాడబోతూ వుండడంచేక ఆగిపోయి అతడివైపు చూసింది.

విజయా, సుందరితోబాటూ బియ్యంలో రాళ్ళేరుతున్న వాళ్ళ అమ్మకూడా ఆశ్చర్యపడి వింటూ వుండగా అన్నాడు రాజు—

"ఇంత మందిని కన్నదానివి! వీళ్ళతోబాటు నన్నూ కనివుంటే నీ సొమ్మేం పోయి వుండేదమ్మా!" ★